

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు : 10


# చిత్తు బొత్తులాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి



ముగ్గురు జూదరులు అరెస్ట్

5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు, రూ.3,29,500 నగదు స్వాధీనం

తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

## నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# ప్రాణం తీసిన పోలియో చుక్క

## పల్స్ పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే ఓ చిన్నారి మృతి



కల్హే ర్. 12. అక్టోబర్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కలను ఆదివారం కంగ్టి మండలం భీమ్రాలో చిన్నారి మృతి సంఘటన చోటుచేసుకుంది. మృతుని తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఊర్లో నిర్వహించినపోలియో సెంటర్ లో చుక్కలు వేసుకుని ఇంటికి వచ్చామని చెప్పింది. అంతలోపే వాంతులు చేసుకోవడం, గుక్క పేట్టి ఎడతెరిపిగా ఏడ్చాడని తల్లి బాధ తెలిపింది. కళ్ళు తెల్లగా చేయడం, కాళ్లు చేతులు విలవిలా కొట్టుకుని కళ్ళ ముందే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళముందు కొడుకు చనిపోవడంతో ఏం చేయాలో అర్థం కావట్లేదని స్థానికులతో బోరున ఎడ్చుకుంటూ విలపించింది... కంగ్టి వైద్య అధికారి వివరణ! వ్యాక్సిన్ వల్ల ఎలాంటి ప్రమాదం జరగదు: డాక్టర్ నాగమణి కంగ్టి (ఎం) భీమ్రాలో పల్స్ పోలియో వేసిన 20ని. బాబు చనిపోయాడని తల్లిదండ్రులు ఆరోపించిన విషయం. దీనిపై కంగ్జి మెడికల్ ఆఫీసర్ నాగమణి స్పందించారు. వ్యాక్సిన్ వల్ల అలాంటి ప్రమాదం జరగదన్నారు. మండలంలో అన్ని చోట్ల వ్యాక్సిన్ వేశామని ఎక్కడ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదన్నారు. పోలియో వల్ల ఇప్పటివరకు అలాంటి సంఘటనలు జరగలేదన్నారు. వ్యాక్సిన్పై అసత్య ప్రచారాలు వ్యాక్సిన్ వేయించుకున్న తల్లిదండ్రులు నమ్మెద్దు తెలిపారు జరిగిన సంఘటనపై పూర్తి విశ్లేషణ తర్వాత వివరాలు తెలుస్తాయని పోలియో చుక్కలకు జరిగిన సంఘటనకు ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ వివరణ ఇవ్వడం జరిగింది.

## పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అలయ్ బలయ్




మండల పరిధిలోని పోల్కంపల్లి - ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నాడు నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరై మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఈప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. కాని రెండేళ్ల కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలు కాదు.. కదా గ్యారంటీ లేని పథకాలుగా మిగులుతున్నాయని ఆరోపించారు. దసరా పండుగ వస్తే మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ్మ కార్యకర్తలను

# పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్





**విజయదశమి సందర్భంగా పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ ఆధ్వర్యంలో**

**మునిపల్లి అక్టోబర్ 12 ప్రజాజ్యోతి:-** మండల పరిధిలోని పోల్కంపల్లి - ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నాడు నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరై మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఈప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. కాని రెండేళ్ల కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలు కాదు.. కదా గ్యారంటీ లేని పథకాలుగా మిగులుతున్నాయని ఆరోపించారు. దసరా పండుగ వస్తే మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ్మ కార్యకర్తలను ఒక సారైనా కలిశారా.. తాను మాత్రం కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి పేరుతో రూ.50లక్షలు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇ ప్పుడు మంత్రిగా ఉండి అందోల్ ను అభివృద్ధి చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గద్దె దించి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. అలాగే స్థానిక ఎన్నికల్లో పార్టీ నియమాలకు కట్టు బడి ఉండి పార్టీ బలోపేతానికి గెలుపించాలని పిలుపునిచ్చారు. అందరు ఒకే వేదికపై ఉండేది ఒక్క అలయ్ బలయ్ కార్యక్రమం ఉంటుందన్నారు. పీఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 10ఏళ్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా సేవకు అంతకితశీ పార్టీ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ ప్రజలకు సేవ చేసేందుకు మేము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మునిపల్లి మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ అన్నారు తాము రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చామని, అందుకే పీఎస్ ఆర్ ఫౌండేషన్ 2015లో ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తాను జడ్పీటీసీగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించాం.. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందు గా దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకును ఒకరికొకరు పెట్టుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నారాయణ, బీఆర్ ఎస్ పుల్కల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మునిపల్లి మండల మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్, వెంకటేశం గౌడ్ శంకరయ్య గోపులారం బాగయ్య మక్త క్యాసారం విట్టల్ పైతర మొగులయ్య మాజీ ఎంపీటీసీ మంద రాజశేఖర్, నాగేష్ పీఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు వనంపల్లి రాజ్ కుమార్ కల్లుగీత సంగం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయకులు గడ్డం భాస్కర్,పరుశరాం గౌడ్, మౌలాన, మొగులయ్య, మేతరి మానయ్య కలాల్ యాదయ్య గౌడ్ ఫారుక్ పటేల్ సిద్ది పవన్ మోహన్, ఇమ్రాన్ పటేల్, రాజు, జంషీద్, అంజన్న, శేఖర్, వెంకటేశం, దత్తు, నాగన్న, సిరాజోద్దీన్, శేఖర్, ఖుర్షిద్, సురేష్జి పి ఎస్ ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ పెద్దలోడి రాజు సుధాకర్ మునిపల్లి నవీన్ మునిపల్లి బోయిని రాజేందర్ మల్ల రెడ్డి పేట రాజు గోపులారం కిరణ్ గౌర్రె గట్టు కీర్తి పోల్కంపల్లి శ్రీకాంత్ అంతారం మోహన్ పెద్ద చలిమెడ శ్రీనివాస్ పిల్లోడి ధనరాజ్ గార్లపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు తప్పనిసరి 0 నుండి 5 సంవత్సరాలకు పిల్లలకు తప్పనిసరి వేయించాలి

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్హే ర్ .డాక్టర్ జేబా**



**కల్హే ర్. 12. అక్టోబర్ (ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ సెంటర్లో రెండు మూడు వాడలకు ఒక సెంటర్ చొప్పున 0 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కల మందు తప్పనిసరి వేయించాలని కల్హేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జేబా షాహిమిన్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆస్పత్రిలో చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఈరోజు డ్రాప్స్ వేయించలేని వారు రేపు, ఎల్లుండి డోర్ టు డోర్ పర్యవేక్షించనున్న సిబ్బంది చుక్కల మందు వేస్తారని, వారికి సహకరించాలని కోరారు. పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని.పోలియో చుక్కల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రావని ఊహాగానాలు నమ్మవద్దని పోలియో బారిన పడకుండా ఉండాలంటే కచ్చితంగా పోలియో వేయించాలి. ప్రభుత్వం అందిస్తున్న మంచి కార్యక్రమానికి సహకరించాలి.

# చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖులు.రాజకీయ నేతలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 12:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు దావూద్ చిన్న కుమారుడు షేక్ మగ్దూం అలీ కి జన్మించిన కవల చిన్నారులు కుమార్తె ఈశరత్ ఫాతిమా, కుమారుడు ఇబాద అలీ,అకిక ముబారక్ శుభకార్యం శివ్వంపేట మండల కేంద్రంలోని జే.కే ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు వైభవంగా జరిగింది,దావూద్, షేక్ అలీ, మగ్దూం అలీ, ఆహ్వానం మేరకు పలువురు ప్రతినిధులు జర్నలిస్టులు బంధుమిత్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది, శుభకార్యానికి హాజరైన వారందరికీ దావూద్, షేక్ అలీ, మగ్దుమ్ అలీ, దగ్గరుండి సహా పంక్తి భోజనం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి, రవి, గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, ముఖ్య సలహాదారులు ముంద్రాతి బాలేష్, జర్నలిస్టులు పెద్దగొని నటరాజ్ గౌడ్, బాసంపల్లి కిషోర్ గౌడ్, కొండ సంపత్ చారి, నాయకులు వారాల గణేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, వంజరి కొండల్, బిజిలిపురం సత్తయ్య, బిస్కుంద అంజయ్య, కమలయ్య గారి వెంకటేష్, వంజరి నర్సయ్య, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, ప్రభులింగం గౌడ్, మెతుకు మల్లేష్, కాముని నాగేష్, లస్కర్ ఆంజనేయులు, సోను, సద్దాం, తదితరులు ఉన్నారు,

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**జిల్లా పరిషత్తు తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 12:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా ఉపయోగపడుతుందని మెదక్ జిల్లా పరిషత్తు తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అన్నారు, శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన హుస్సేన్ కు నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరి అయిన 51 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మన్సూర్ చేతుల మీదుగా ఆదివారం నాడు బాధిత కుటుంబ సభ్యులు హుస్సేన్ కు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా మన్సూర్ మాట్లాడుతూ పది సంవత్సరాల గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అనేకమంది నిరుపేద కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి ఆదుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు,స్థానిక శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి నిరుపేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మన్సూర్ అభిప్రాయపడ్డారు, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బాలమని నరేందర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నరసింగరావు, మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాపయ్య చారి,సలీం, అబ్బాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు

# అందరికీ వేదం అభినందనీయం

**బీజేపీ జాతీయ నేత మురళీధర్ రావు**
**దత్తగిరిలో ప్రత్యేక పూజలు**

**జహీరాబాద్, అక్టోబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )**రాష్ట్రంలో ఎక్కడ ఈ విధంగా అందరికీ వేద విద్యను అందించడం అభినంద నీయమని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగా లు ప్రత్యేక రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామివారు, పంచ వృక్షాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు మురళీధర్ రావు పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం, ఉచిత వేద పాఠశాల, గోసేవ, నిత్య



అన్నదానం, నిర్వ హించడంపై ట్రస్ట్ సభ్యులను అభినందించారు .వారిని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆయనకు తీర్థ ప్రసాదం అందజేసి ఘనంగా సన్మానించారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు శేరి నర్సింగ్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పండరినాథ్, మండల అధ్యక్షుడు బంటు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తు బొత్తులాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి..

**ముగ్గురు జూదరులు అరెస్ట్**
**5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు, రూ.3,29,500 నగదు స్వాధీనం**
**తూప్రాన్ సిఐ రంగాకృష్ణ**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 12** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని దామరంచ అటవీ ప్రాంతం శివారులో గుట్టుచప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు అటవీ ప్రాంతల్లో నాణేలు ఎగరవేత జూదక్రీడలపై పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించామని తుప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని, వెల్దుర్తి ఎస్ఐ రాజు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారని అయన అన్నారు. దాడి సమయంలో, అక్కడ జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకునమని, సుమారు పది మందికి పైగా వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారన్నారు. దాడి సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించగా, జూదంలో ఉపయోగించిన 5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు మరియు రూ.3,29,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నగదు వారు ఆటలో ఉపయోగించినదిగా గుర్తించారు. అక్కడి నుండి సేకరించిన ఆధారాలను ఆధారంగా చేసుకొని, జూదం నిర్వహించిన ప్రధాన వ్యక్తులు మరియు పరారీలో ఉన్నవారి వివరాలను సేకరించడానికి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. జూదం ఆడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో చట్టం మరియు శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ రంగా కృష్ణ తెలిపారు.. ప్రజల



సహకారంతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. జూదాలు వల్ల చాలా కుటుంబాలు నష్టపోతున్నాయని, జూదం సమాచారం ఉంటే నేరుగా సమాచారం అందించాలని సిఐ పిలుపునిచ్చారు. ఇటువంటి రహస్య సమాచారం ఇచ్చే వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు జూదాలకు దూరంగా ఉండాలని సూచించారు. లేదంటే వాటివల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని కేసులపాలై పోలీసు స్టేషన్ ,కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలియజేసారు. ఈ సంఘటనపై సంబంధిత విభాగ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాకృష్ణ తో పాటు ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకటా అడుతున్న స్థావరంపై పోలీసులకు దాడి నగదు 3070 రూపాయలు స్వాధీనం..

**ఎస్సై మధుసూదన్ రెడ్డి**

**కల్హే ర్. 12. అక్టోబర్ ట ప్రజా జ్యోతిఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని రామిరెడ్డిపేట్ గ్రామం లో నమ్మదగిన సమాచారం ప్రకారం పోలీసులు ఆకస్మిక దాడి చేసి పుట్టి సంగయ్య ఇంటి ముందు సీసీ రోడ్ మీద 7 మంది పేకాట ఆడుతూ ఉండగా కల్హేర్ యస్ ఐ సిబ్బంది పట్టుకున్నారు వారి నుండి రూ 3070 నగదు సీజ్ చేయడం జరిగింది మరియు వారిపై కేసు



నమోదు. కావున దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల సదుపాయాలు సహాయ సహకారాలు అందించడానికి. పోలీసు ముందుంటుందని చట్టరీత్య నేరమైన పేకాట ఆడడం మద్యపానం తాగి వాహనాలు నడపడం వంటి చర్యలు చేపట్టిన వారికి కచ్చితంగా చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ప్రజలకు సూచనలు చేశారు

# పార్టీ అవకాశం కల్పిస్తే ఎంపీటీసీగా పోటీ చేస్తా

**గాలి లక్ష్మీనారాయణ**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎంపీటీసీగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు అవకాశం కల్పించి ఎంపీటీసీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తానని తుజాల్పూర్ గ్రామానికి చెందిన గాలి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతివంటి తదితర కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ టికెట్ తనకి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నట్లు తెలియజేశారు.

# నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

**రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 12:** నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశు భ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కోతకు గురై గుంతలు పడిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు.

**కల్హే ర్. 12. అక్టోబర్. ట్రప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలహేర్ నుంచి రెండు జిల్లాల సరిహద్దు అయిన కామారెడ్డి సంగారెడ్డికి అనుసందమైన చిన్నపాటి రోడ్డు గత కురిసిన భారీ వర్షాలకు పూర్తిగ ధ్వంసమై 10 నుంచి 12 ఫీట్ల లోతు వరకు గుంతల మయం ఏర్పడింది కొంత భాగంలో కొంత భాగం పూర్తిగా వర్షానికి కొట్టుకపోవడం జరిగింది అట్టి వాటిని నేడు తాత్కాలిక మరమ్మత్తుల పనులను స్థానిక నాయకులు మరియు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న సంగారెడ్డి–కామారెడ్డి సరిహద్దు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు వాహనదారులకు తప్పని తిప్పలు: సంగారెడ్డి–కామారెడ్డి జిల్లాల మధ్య దూరాభారాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన సరిహద్దు రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్హేర్, పిట్లం అలాగే మహారాజు వాగుపై నిర్మించిన లోవర్ బ్రిడ్జి పై ఉన్న ఇనుప చూవ్వలు తేలి ప్రమాదకరంగా మారడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి సైడ్ వాల్స్ లేక పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి కావున ప్రజల





సంక్షేమం కోరి రోడ్డును బిటి రోడ్డుగా మార్చి రెండు జిల్లాల సరిహద్దు గ్రామాల ప్రజలకు సౌకర్యం కలిగించాలని ప్రజలు కోరుచున్నారు..తాత్కాలికంగా మొరము మరియు మట్టి వేయడం వలన కొంచెం ఉపశమనం జరుగుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మై భారత్ యువ భారత్ సేవలు మరువలేనివి,,,,



యువకుల్లో కిశోర బాలురలో పూర్తినిస్తున్న సంస్థ,,,, చదువుతోపాటు క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి,,,, ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలి ఆరోగ్యంగా ఉండాలి,,,, కళాశాల మైదానానీ మరమతు చేస్తాం,,,, మినీ స్టేడియానికి భూమిని కేటా ఇస్తాం,,,, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు క్రీడలకు అండగా ఉంటాడు,,,, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,, రామాయంపేట ప్రజా జ్యోతి అక్టోబర్ 12 స్వాతంత్రం వచ్చిన తర్వాత యువజనులను చైతన్యం చేయడానికి దేశభక్తి సామాజిక స్పృహ కోసం శిక్షణ ఇవ్వడానికి దేశమంతటా నెహ్రూ యువకేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని మెదక్ జిల్లా సిద్దిపేటలో చేయడంచేయడం జరిగిందని టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావుఅన్నారు ఆయన రామాయంపేట పట్టణంలో బ్లాక్ లెవెల్ యువజన క్రీడోత్సవాలను ప్రారంభించి పూర్తయిన తర్వాత బహుమతి ప్రధానం కూడా చేస్తూ గత 60 సంవత్సరాలుగా ఎన్వైకే సంస్థ ద్వారా యువజనులు సామాజిక దేశభక్తి అలవర్చుకున్నారన్నారు ప్రస్తుతం అది మైభారత్ యువ భారత్ పేరుతో సేవలు అందిస్తున్నారు అన్నారు మై భారత్ యువభారత్ సేవలు చేస్తున్న మరువలేని అన్నారు క్రీడలు చదువుతోపాటు చైతన్యానికి ఆత్మవిశ్వాసానికి ముందు ముందు జీవితంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకోవడానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు ఓటమి గెలుపుల వల్ల వివేకము కలుగుతుందన్నారు చదువుతోపాటు క్రీడలు ఆడాలని ఆయన కోరారు కాలేజీ మైదానాన్ని గడ్డి తొలగించి శుభ్రం చేస్తామన్నారు మినీ స్టేడియానికి స్థలం కేటాయిస్తామని చెప్పారు అనంతరం ఆయన బ్లాక్ లేవు క్రీడలను యూత్ గర్ల్స్ కబడ్డీ టాస్ వేసి ప్రారంభించారు ఈ క్రీడలలో యూత్ వాలీబాల్ 100,,,200,,,400 రన్నింగ్ పోటీలు నిర్వహించారు సెటిల్ పోటీలు కూడా నిర్వహణ జరిగిందని నిర్వాహకుడు యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు ఈ క్రీడలలో యూత్ మహిళల కబడ్డీ గురుకుల డిగ్రీ కళాశాల విజేతగా నిలిచింది రన్నర్ అప్పుగా జూనియర్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ కుమార్ టీం విజేతగా నిల్వగా ద్వితీయ స్థానంలో అభిరామ్ టీం నిలిచింది సెటిల్ టోర్నమెంట్లో భూమేష్ టీం సెకండ్ రెండో స్థానంలో శశి టీం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్ నరేష్ భవాని గురుకుల మహిళల డిగ్రీ కళాశాల పిడి అల్లాడి వెంకటేశ వినేయు సాగర్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ శేఖర్ పాల్గొన్నారు

## చిన్నారులకు పోలియో చుక్కలు అమృతం

డాక్టర్ సంధ్యారాణి నారాయణఖేడ్







అక్టోబర్ 12 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా పల్స్ పోలియో కార్యక్రమం నారాయణఖేడ్ పట్టణములో వాసవి క్లబ్ రాజీవ్ చౌక్ దగ్గర మరియు లైన్స్ క్లబ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర డాక్టర్ సంధ్యారాణి డిప్యూటీ డియం హెచ్ ఒ, నారాయణఖేడ్ , శ్రీశైలం ఎస్ ఐ నారాయణఖేడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసినారు. ఈ సందర్బంగా డాక్టర్ సంధ్యారాణి డిప్యూటీ డియం హెచ్ ఒ మాట్లాడుతూ.... పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు అమృతంలాగా పనిచేస్తాయని, చిన్నపిల్లల్లో రోగాన్ని నివారిస్తాయని, అర్హులైన ప్రతి ఒక్క చిన్న పిల్లలు పోలియో చుక్కల మందులు వేసుకోవాలని తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో 0–5 సంవత్సరాల పిల్లలు 24069 ఉండగా 21996 పిల్లలకు పోలియో చుక్కలు వేసినమన్నారు. పర్సెంటేజీ – 91 వేశామన్నారు. కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు శ్రీ. మాణిక్ ప్రభు ,వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీ. సాయిబాబా , పట్టణ అధ్యక్షులు దారము కృష్ణ మూర్తి , అదేవిదంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ సాయి సంగమేశ్వర్ , జోన్ చైర్మన్ శ్రీ రాజుకుమార్, మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం వెంకటాపూర్ చౌరస్తా దగ్గర మరియు జుకల్ తండా దర్గా దగ్గర వలస వచ్చిన వారికీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. తరని, ఎంపీ హెచ్ ఈ ఒ బాలియనాయక్, హెల్త్ సూపెర్వైసోర్ కిరణ్ సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ జట్ల. భాస్కర్, పరుశరామ్ రాథోడ్,ఎ ఎన్ యమ్ ‘ సత్యమని, గంగామణి, అంగన్వాడీ టీచర్స్ నాగేశ్వరి, స్వరూప, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.